
# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

నవంబర్, 2024



## పాఠకులకు కార్తీక మాస శుభాకాంక్షలు

# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

నవంబర్ , 2024

# విషయ సూచిక

సంపుటి-3

సంచిక-11


| | | |
|---|---|---|
| 01 | సంపాదకీయం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 02 | శ్రీ గణేశ పురాణం | శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య |
| 03 | శ్రీ వేంకటేశ్వర రహస్యం | శ్రీమతి నడుముక్కల శ్రీకలి |
| 04 | పురాణంలో మహిళలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 05 | ఐశ్వర్యయోగం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 06 | ఋషిచరిత్ర | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 07 | కాశీ కథలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 08 | స్తోత్రమాలిక | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 09 | గురుదేవుల జీవన కవనము | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |


శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీ గురుభ్యోనమః శ్రీ మాత్రే నమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.

**https://srivaddipartipadmakar.org**

© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.




యజ్ఞముల ద్వారా, అగ్నికార్యముల ద్వారా పరమాత్మతో మనలను అనుసంధానం చేస్తాడు పంచభూతదివ్యస్వరూపుడు అగ్నిభగవానుడు.ఆ అగ్నిభగవానుని ద్వారా వశిష్ఠునికి చెప్పబడి వేదవ్యాసునిచే లోకానికి అందించబడినది ఈ అగ్నిపురాణం. సంక్షిప్తంగా నవాహ (౯ రోజుల) పారాయణమునకు వీలుగా అభినవశుక, ప్రవచననిధి పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు, వారి దివ్యాశీస్సులతో తమ శిష్యులచే సంకలం చేయించిన ఈ గ్రంధాన్ని భక్తిశ్రద్ధలతో పారాయణ చేసినవారికి సమస్త వాస్తుదోషాలు, శత్రుపీడలు తొలగి, భయంకర కష్టాల్లోంచి బయటపడతారు. పుష్కరంలో స్నానం చేసి నూరు కపిలగోవులను దానం చేసిన మహాఫలితం పొందుతారు.

పూజ్య గురుదేవులు అందించిన పుస్తకముల కొఱకు:

https://shop.srivaddipartipadmakar.org

శ్రీ ప్రణవపీఠం

సత్యం వద - ధర్మం చర

ఏలూరు

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# సంపాదకీయం

## కలియుగం – కర్తవ్యం



నేడు ప్రపంచం అశాంతితో ఉన్నది. యుద్ధవాతావరణం భయం కొల్పుతుంది. కలిప్రభావంతో సనాతన ధర్మంపై, ఆలయాలపై దాడులు పెచ్చు మీరి పోయాయి. సనాతన ధర్మం కొరకు పరితపించే ధర్మాత్ములపై అభాండాలు వేయడం, దుష్కార్యాలను చేయడం ఒక అలవాటుగా మారింది. అకృత్యాలను, అరాచకాలను, అన్యాయాలను నిర్భయంగా కొనసాగిస్తున్నారు. దుర్మార్గులు స్వేచ్ఛావిహారం చేస్తున్నారు. వారిని, వారి చెడ్డపనులను ఖండించడమే కాక, సనాతనధర్మ ప్రచారకులకు ఇతోధికంగా అన్ని విషయాలలో సహకారం అందించాలి. అప్పుడే ధర్మపరిరక్షణ సాధ్యమై తీరుతుంది. భగవదనుగ్రహం తప్పక లభిస్తుంది.సనాతన ధర్మాన్ని తూలనాడే చీడపురుగులు నశించాలి, ధర్మసంస్థాపన జరగాలి. ఈ దీపావళీ నుండి మీరందరూ సంకల్పం చేసుకొండి. సనాతన ధర్మాచరణకు ఉన్న అడ్డంకులు తొలగాలి. సర్వశ్రేయస్సులు కలగాలి. దీని కోసం ప్రణవపీఠ భక్తులందరు దేవీభాగవతమునందలి వసుధా(వసుంధరా) స్తోత్రాన్ని దానితో పాటుగా 'ఓం హ్రీం శ్రీం క్లీం వసుధాయై నమః అనే 'వసుధా మంత్రాన్ని నిరంతరం జపించవలసినదిగా సూచిస్తున్నాం. ఈ మంత్రజపం ఇహపరాలను అందిస్తుంది. జీవితాలను ప్రశాంతంగా ఉంచుతుంది.కలియుగంలో మానవులు తరించడానికి పురాణాలు తప్ప మరొక మార్గం లేదు.


శ్లో॥ కృతాదౌ బహవోధర్మాః కలౌధర్మస్తు కేవలమ్
పురాణ శ్రవణాదన్యో విద్యతే నాపరో నృణామ్ ॥

అని స్కాందపురాణం చెపుతున్నది. హైదరాబాదులో శాశ్వత పురాణప్రవచనమండప నిర్మాణం అందుకే చేపడుతున్నాం. ఆ మండపనిర్మాణానికి ఎవరికి తోచిన సహకారం వారు అందించవచ్చును. ఒక లక్షకు పైబడిన ధనం దానం చేసిన వారి పేరు శాశ్వతంగా మండపంలో ఉంచబడుతుంది. ప్రత్యేక కలశస్థాపనలతో కూడిన కార్యక్రమాలలో వారి గోత్రనామాలతో అర్చన జరుగుతుంది. దాని వలన వారందరూ ఇహ సుఖాలతో బాటుగా కైవల్యం కూడా పొందుతారు. సత్సంగ సభ్యులు దీనికోసం కృషి చేయండి. ఎవరు ఎంత ధనం ఇవ్వగలిగితే అంత ఇవ్వవచ్చు.కార్తికమాసం వచ్చింది. కార్తికపురాణం విని మీమీ శక్తిని అనుసరించి చేయవలసిన పనులు చేయండి. కార్తికమాసం, మాఘమాసం, మార్గశీర్షం, ఆషాఢం- ఈ మాసాలలో చేసే దానాలు మరింత ఫలితం ఇస్తాయి. కనుక మండప స్థల నిర్మాణాలకు మీ వంతు సహకారం అందించి, గురుహరిహరవిరించిగురుమూర్తి కటాక్షం అందగలరు అని అనేక మంగళాశాసనాలు చేస్తున్నాను.

దీపజ్యోతిః పరబ్రహ్మ దీపజ్యోతిః జనార్ధనః
దీపో హరతు మే పాపం దీపదేవి నమోఽస్తుతే ॥

వద్దిపర్తి పద్మాకర్

# శ్రీ గణేశ పురాణం



శంకరుని ఏకాంతమందిరంలోనికి ప్రవేశించబోతూ పరశురాముడు, అక్కడ ఉన్న శ్రీగణపతిని, కుమారస్వామిని, వీరభద్రుని చూచాడు. వారిని పలుకరించి లోపలికి వెడుతుండగా గణపతి అతడిని ఆపాడు — "భార్గవా! శివుడు యోగనిద్రలో ఉన్నాడు. యోగుల వద్దకు అనుజ్ఞ లేనిదే వెళ్ళరాదని శాస్త్ర నియమం ఉన్నది. నేను వెళ్ళి శివుని స్థితిని గ్రహించి, ఆయన అనుమతి తీసుకొనే దాకా ఇక్కడే ఉండు," అని శ్రీగణేశుడు పలికాడు. అది విన్న భార్గవరాముడు గణేశునితో ఇలా అన్నాడు — "సోదరా! సకల భూతపిత అయిన ఈశ్వరుని, సర్వమాత అయిన పార్వతిని దర్శించి నమస్కరించాలని నా కోరిక. శివానుగ్రహంతో సకల శక్తులనూ పొంది, ఇరవై ఒక్క మార్లు క్షత్రియసంహారం చేసాను. కార్తవీర్యుని, సుచంద్రుని సంహరించాను. దేవదేవుని, మహాదేవుని అనుగ్రహంతో సర్వశాస్త్రాలు, విద్యలూ అభ్యసించి పండితుడినయ్యాను. ఆయన నా గురువే కాదు, జగద్గురువు. ఆయన దర్శనానికి వెళ్ళడానికి శిష్యులకు, భక్తులకు ఎవ్వరి అనుజ్ఞ అవసరంలేదు." "శివుడంటే ఎవరు? సగుణ నిర్గుణస్వరూపుడు. భక్తులను అనుగ్రహించడానికి ఆయన రూపం ధరించాడు తప్ప, లేకుంటే ఆయనకు రూపం ఎక్కడిది? నిష్కర్ముడు, రూపరహితుడు, సర్వవ్యాపకుడు, అనంతుడు అయిన శివునికి నిద్ర ఏమిటి? యోగమేమిటి? శివుడు సత్యం, పరబ్రహ్మం, జ్యోతిస్స్వరూపం అని వేదశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. సనాతనుడు, స్వేచ్ఛామయుడు, దయాసముద్రుడు, దీనబంధువు, మునీశ్వరుడు, ఆత్మారాముడు, పూర్ణకాముడు, వ్యక్తావ్యక్తుడు, పరాత్పరుడు, పురాణపురుషుడు, బ్రహ్మకంటె పరాత్పరుడు, సృష్టికర్తలకు సృష్టికర్త, ఈశానుడు, సర్వమంగళమంగళుడు, సర్వమంగళాలకు కారకుడు, అన్ని రకాల శుభాలను లోకాలకు అందించేవాడు, శాంతుడు, సర్వైశ్వర్యప్రదాత, భక్తులకు వరాలిచ్చేవాడు, తొందరగా సంతోషించేవాడు, ప్రసన్నమైన ముఖం కలవాడు, శరణు అన్నంతమాత్రాన కనికరించి భక్తులకు వరాలను ప్రసాదించే మహానుభావుడు, భక్తసులభుడు, నా పరమగురువు అయిన ఆ పరమాత్ముని చూడవలసిందే" ఇలా పరశురాముడు భక్తితో ఉద్రేకంతో పలకగా విన్న గణేశుడు చిఱునవ్వు నవ్వి, మృధుమధురంగా పరశురామునితో ఇలా పలికాడు — సోదరా! నీవు చెప్పిన వన్నీ సత్యాలే. అయినా ధర్మం వేరు. ధర్మసూక్ష్మం వేరు. కనుక శివాజ్ఞ తీసుకొనే లోనికి వెళ్ళాలి అనేది కైలాస నియమం. గురువులను ఏకాంతంగా ఉన్నప్పుడు, కాపలా వారి అనుమతి లేనిదే దర్శించడం నిషిద్ధం.

...ఇంకా ఉంది

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

## దానాలు – ఫలితాలు



ఇలా ఉండగా ఒకనాడు విదేహరాజైన ఈ శ్రుతకీర్తి ఇంటికి శ్రుతదేవుడనే మహర్షి వేంచేసాడు. అది మాధ్యాహ్నిక వేళ. మహర్షిని చూడగానే రాజు లేచి నిలబడ్డాడు. స్వాగతం పలికి భక్తితో ఆసనమిచ్చి గౌరవించాడు. ఋషి కాళ్ళు కడిగి ఆ నీళ్ళను తన శిరస్సున జల్లుకొని, ఇల్లంతా ఆ నీళ్ళని జల్లించాడు. ఆ నీటిలోని కొన్ని బిందువులు బల్లిపై కూడా పడ్డాయి.

పరమపూజ్యుడైన మునీశ్వరుని పాదజల ప్రభావం వల్ల బల్లి రూపంలో ఉన్న హేమాంగునికి పూర్వజన్మ జ్ఞానం కలిగింది. తన పూర్వకర్మలు గుర్తుకు వచ్చి శ్రుతదేవుడిని రక్షించమనీ, శాపవిముక్తి కలిగించమనీ ప్రార్థించాడు. శ్రుతదేవుడు ఆశ్చర్యపోయాడు. బల్లి మానవభాషలో మాట్లాడడం, అందునా రక్షింపమని వేడుకోవడం ఏమిటి? అనుకుంటూ దానితో ఇలా అన్నాడు — గృహగోధికా! నీ మాటలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. నీవెవరవు? నీకు మానవభాష మాట్లాడే శక్తి ఎలా వచ్చింది? ఏ పని చేయడం వల్ల ఇలా బల్లిగా మారావు? ఇంతకీ నీవు పూర్వజన్మలో దేవజాతివాడివా? ఉపదేవజాతివాడివా? లేక మానవ జాతివాడివా? మానవ జాతిలో కూడా ఎవడివి? ఈ వివరాలన్నీ తెలిస్తేనే నీకు సహాయం చేయగలను. నీకీ బల్లి రూపం శాపం వల్ల వచ్చిందా? లేక పాపం వల్ల వచ్చిందా? గురువులమాట వినకపోవడం వల్ల, ఎవరికీ జలదానం చేయకపోవడం వల్ల, లేదా మంత్రశాస్త్రాన్ని చులకన చేయడం వల్ల, పురాణ వేత్తలను, మహాకవులను కించపరచడం వల్ల, మంత్రములను తప్పుగా ఉచ్ఛరించడం వల్ల, మంత్ర వేత్తలను నీచంగా చూడడం వల్ల, ఎన్నో నీచ జన్మలెత్తి చివరకు బల్లిగా పుడతారని యమస్మృతి చెపుతున్నది. అందుకే నిన్ను నీ గురించి చెప్పమని అడుగుతున్నాను. అని శ్రుతదేవుడు చెప్పగానే, బల్లి రూపంలో ఉన్న హేమాంగుడు ఆయనతో ఇలా అన్నాడు — శ్రుతదేవమహర్షీ! నేను ఇక్ష్వాకు వంశస్థుడిని. అప్పటి నా పేరు హేమాంగుడు.

శ్లో॥ యావంతో భూమి కణికా యావంత స్తోయ బిందవః ।
యావంత్యుడూని గగనే తావతీ ర్గా అదానగమ్ ॥
శ్లో॥ సర్వైః యజ్ఞైః మయా చేష్టం పూర్తాన్యాచరితాని మే ।
దానాన్యపి చ దత్తాని ధర్మ జాతం స్వనుష్ఠితమ్ ॥

(శ్రీ స్కం.మ.పు.వై.ఖం.అ.16.శ్లో.23.24)

భూమిపై ఎన్ని ధూళికణాలు ఉన్నాయో, ఎన్ని నీటి చుక్కలు ఉన్నాయో, ఆకాశంలో ఎన్ని నక్షత్రాలున్నాయో అన్ని ఆవులను దానం చేసాను. అనగా అసంఖ్యాకంగా గోదానం చేసాను. అనేక యజ్ఞాలూ చేసాను. అసంఖ్యాకంగా ఇష్టాపూర్తాలను కూడా చేసాను.(ఇష్టము అనగా అగ్నిహోత్రంతో చేసే కర్మలు. పూర్తము అనగా దిగుడు బావి తవ్వించడం, నూతులు తవ్వించడం, చెఱువులు తవ్వించడం, తోటలు పెంచడం, దేవాలయాలు నిర్మించడం, అన్నదానం చేయడం.) ఇక దానాలను కూడా లెక్కలేకుండా చేసాను. కర్మానుష్ఠానం చేసాను.

....ఇంకా ఉంది

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# పురాణం లో మహిళలు

## యశోద

ప్రతి సంఘటన యశోద కళ్ళ ముందు జరిగినప్పుడు, ఆమె కృష్ణుడిని తన కొడుకుగా భావిస్తూ, అతని క్షేమం గురించి ఎల్లప్పుడూ ఆలోచించేది. కృష్ణుడు తన తల్లికి మరింత ఆనందం ఇవ్వాలని అనుకుంటూ, తన సృష్టి మొత్తాన్ని తన నోటిలో చూపించి, ఆమెను ఆశ్చర్యపరిచేవాడు. అయినప్పటికీ, యశోద తన



కొడుకును అలా చూసి మళ్ళీ అతని ప్రేమలో మునిగిపోవడమే కాకుండా, ఒక సాధారణ తల్లిలా అతనికి మరింత ప్రేమను చూపేది.గోకుల గోపికలు కృష్ణుడి అల్లరులు, దుర్మార్గపు ప్రవర్తన గురించి యశోదకు ఫిర్యాదు చేసేవారు. కానీ యశోద తన బిడ్డపై ఉన్న ప్రేమలో మునిగిపోయి, గోపికల మాటలను నమ్మకుండా, వాళ్ళను నిందించేది. అప్పుడప్పుడు యశోద కృష్ణుడిని ప్రేమగా ప్రశ్నిస్తూ, "కన్నయ్యా! మన పెరుగుకు కొరత ఏమి ఉంది? నీ తండ్రి పరువుకు ఎంత నష్టం చేకూరుస్తుంది? పాలు లేదా వెన్న దొంగ అని పిలవడం నీకు ఇష్టంగా ఉందా? వాటిని నేను నీకు ఇవ్వలేకపోయానా?" అని అడిగి, అతనిని సర్దిచెప్పే ప్రయత్నం చేసేది.ఒకరోజు, గోపికల ఫిర్యాదులు విని విసుగుచెందిన యశోద, కృష్ణుడిని రోలుతో బంధించింది. ఈ సంఘటనను చూసి దేవతలు ఆశ్చర్యపోయారు. దేవర్షి నారదుడు కూడా ఈ దృశ్యాన్ని చూసి మంత్రముగ్ధుడయ్యాడు. ఋషులు, దేవతలందరికీ అరుదైన ఈ గొప్ప అనుభవం యశోదకు మాత్రమే లభించింది. ఆ నాటి తన అదృష్టానికి దేవర్షి సంతోషిస్తూ, యశోద మాత భాగ్యం గురించి మురిసి పోయాడు.

### నంద - యశోద యొక్క మునుపటి జన్మ కథ:

శ్రీమహావిష్ణువు రామావతారంలో దేవ, గంధర్వ, యక్ష మొదలైన దేవతలందరూ కోతులు, భల్లూకాల వంటి అనేక రూపాల్లో జన్మించారు. ఇలా చేయడం ద్వారా వారు భగవంతుని సేవించడానికి సిద్ధమయ్యారు. అదే విధంగా, విష్ణువు శ్రీ కృష్ణుని అవతారం ఎత్తడానికి ముందు, బ్రహ్మదేవుడు అన్ని దేవ గణాలను పిలిచి, కృష్ణుడి సేవ కోసం భూలోకంలో జన్మించమని కోరాడు. అప్పుడు ద్రోణుడు అనే వసువు మరియు ధర అతని భార్య భూలోకంలో జన్మించిన తర్వాత కూడా భగవంతునిపై అపరిమితమైన ప్రేమ మరియు అనురాగ భక్తిని పొందే వరం కోరతారు. వారి భక్తికి సంతోషించిన బ్రహ్మ తథాస్తు అన్నాడు. ఆ దంపతులు నంద - యశోదలుగా జన్మించి, విష్ణువును తమ కుమారుడిగా పెంచారు.

..ఇంకాఉంది

**శ్రీ రామ జయ రామ జయ జయ రామ**

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః శ్రీ మాత్రేనమః శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 337. విధాత్రీ - [ఓం ఐం హ్రీం శ్రీం విధాత్ర్యై నమః]



ధాత్రి అనగా ధరించేది. తన విశిష్ట శక్తులతో సకల లోకాలలోని ప్రాణులనూ ధరిస్తున్నది. అనగా అందరినీ మోస్తూ, వారి సంరక్షణ బాధ్యతను స్వీకరిస్తున్నది. కనుక అమ్మవారికి 'విధాత్రి' అని పేరు. ధాత అన్నా, విధాత అన్నా, బ్రహ్మ అని అర్థం. విధాత అయిన బ్రహ్మ భార్య కనుక అమ్మవారి ఒకానొక శక్తి స్వరూపానికి అనగా సరస్వతీ స్వరూపానికి విధాత్రి అని పేరు.అన్ని లోకాలకు తల్లి కనుక అమ్మవారిని విధాత్రి అంటారు. ఆమెకు పైన మరొక జనని లేదు. అని నిగూఢార్థం. ధాత్రి అంటే ఉసిరిక అని కూడా అర్థం. ఉసిరిక చెట్టు రూపంలో ఉంటూ భక్తులను అనుగ్రహిస్తున్నది అని కూడా మరొక అర్థం.

### మంత్రప్రయోగవిధానం — ఫలితం

కొందరికి ఏపని తలపెట్టినా పూర్వ జన్మకర్మలవల్ల ఆ పని అవ్వదు. తలపెట్టిన కార్యక్రమం దిగ్విజయంగా జరగాలంటే ఈ మంత్రాన్ని ప్రయోగించాలి. 75 దినాలపాటు ఉసిరిక ఆకులతో కాని, లేక మారేడు ఆకులతో కాని (యథాశక్తిగా) అమ్మవారిని పూజిస్తూ ఈ మంత్రాన్ని శక్తిని అనుసరించి జపించిన వారికి అనుకొన్న పనులు అవుతాయి.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

# ఋషి చరిత్ర

## మరీచి మహర్షి




ఆయన కుమారుడైన కశ్యపమహర్షి వల్ల మరీచి మహర్షి కళ అను యువతిని పెండ్లియాడి కళ వల్ల కశ్యపునికి శ్రీమహావిష్ణువు అంశగా జన్మనిచ్చినాడు. (కశ్యప మహర్షి తన తండ్రినుండి ప్రజాపతిత్వాన్ని కూడా పొందినట్టు చెప్పబడినది ). బ్రహ్మదేవుడు పుష్కరంలో జరిగినటువంటి గొప్ప యజ్ఞంలో మహర్షి మరీచిని "అచ్ఛావాక్" అనేటువంటి పదవిలో నియమించాడని, అంతేకాకుండా పదివేల శ్లోకాలతో కూడిన బ్రహ్మపురాణాన్ని దానంగా మొట్టమొదటగా బ్రహ్మదేవుడు మరీచికే ఇచ్చాడని ప్రశస్తి. ద్వాపరయుగములో మహాభారత కాలములో భీష్మునికి అంపశయ్య మీదనుండగా దర్శనమిచ్చినట్టు కూడా చెప్పబడినది. బ్రహ్మాండపురాణము తదితర పురాణములలో మరీచి ప్రస్తావన ఉన్నది. కృతయుగమునందు ధృవునికి తపస్సు చేయమని సలహా ఇచ్చినవాడు మరీచి. మరీచి గొప్ప జ్ఞాని, బ్రహ్మ మానసపుత్రునిగా పురాణాలలో చిత్రీకరించబడింది.మరీచి మహర్షి యొక్క మహత్తు చాలా గొప్పది అనేకమంది సామాన్యులకు యోగ మార్గం చూపించిన మహా తపస్వి.మహర్షులు అందరిలోనూ మరీచి మహర్షి యొక్క స్థానం చాలా ప్రత్యేకమైనది అని చెప్పవచ్చు . వారి ప్రస్తావన అనేక పురాణములు రామాయణ ,భారతముల లోనూ కనిపిస్తుంది. భారతంలో అర్జునుడు జన్మించినప్పుడు భీష్ముడు అంపశయ్యపై ఉన్నప్పుడు వారి ప్రస్తావన కనిపిస్తుంది. మరీచి మహర్షి పేరుతో మరీచ్యాసనము అను ఒక యోగాసనము కూడా ఉన్నది.వారు సంహితలను కూడా లోకానికి అందించారు .

...ఇంకా ఉంది

★★★★★★

# కాశీ కథలు

## దివోదాసుని వృత్తాంతం



ఎంత ప్రయత్నము చేసినప్పటికీ, ఎన్ని వేషాలు వేసినప్పటికీ దివోదాసు పాలనలో చిన్న లోపమును కూడా కనిపెట్టలేకపోయారు.అక్కడి ప్రజల్లో, ఆయన పాలనలో ఎలాంటి లోపం కనిపించలేదు. వీరందరు కూడాను దీర్ఘకాలం కాశీలో ఉండి కూడా ఏమీ చేయలేకపోయారు.వీరంతా ఇలా అనుకున్నారు "ఆహా! ఎంత గొప్పని ప్రదేశం ఈ కాశీ".మనం ఇన్ని దినములనుండి ఇక్కడ ఉన్నప్పటికీ ఏ విధమైనటువంటి ఉపయోగం లేకుండా పోయింది. స్వామి కార్యాన్ని పూర్తి చేయకుండా స్వామికి మనం ముఖం చూపించినట్లయితే మనం ఈ ప్రపంచంలో అత్యంత సిగ్గులేని నీచులుగా మిగిలి విశ్వానికి భారమవుతాము.స్వామికి కార్యం పూర్తి చేయకుండా మన ముఖం ఎలా చూపించగలుగుతాం అని భావించారు.మనం పురాణములను కూడా విని ఉన్నాం, పురాణములలో కాశీ మహత్తు చాలా గొప్పగా వివరించబడింది.ఎటువంటి పాపులైనా కాశీని ఆశ్రయిస్తే వారికి అన్ని సద్గతులు లభించడమే కాకుండా పాపములు నశిస్తాయి,శివుని యొక్క కృప నేరుగా ఉంటుంది. అందువల్ల మనం ఈ కాశీలో ఉండిపోవడం తప్ప మనకు ఇతర మార్గము లేదు. లింగ ప్రతిష్ఠ యొక్క మహిమ తెలిసిన ప్రమధ గణములు కాశీలో శివలింగములను ప్రతిష్ఠ చేసారు .తారకుడు తారకేశ్వర లింగమును స్థాపించినాడు,ఈ లింగమును దర్శించిన వారికి తారక జ్ఞానం కలుగుతుంది.తిలపర్ణుడు తిల పర్ణేశ్వర లింగమును ప్రతిష్ఠ చేసెను ఈ లింగమును మనం చూసిన మాత్రం చేతనే తిలాప్రమాణముగా ఉన్న పాపం కూడా నశించిపోతుంది.స్థూలకర్ణేశ్వరుడు స్థాపించిన స్థూలకర్ణేశ్వర లింగమును దర్శిస్తే దుర్గతిని పొందరు,గొప్ప పుణ్యము ప్రాప్తిస్తుంది. దృమిచండేశ్వరుడు అను లింగమును ధృమిచండి స్థాపించెను ఈ లింగమును పూజించిన వారికి పాపములు అంటవు. ప్రభామయేశ్వర లింగమును దర్శించినవారు ఇతర ప్రాంతములో మరణించినా విమానములో శివలోకమునకు వెళ్తారు. సుకేశ్వరుడిని పూజించిన నరులు చర్మ,రక్త,మాంసాలు కలిగిన శరీరమును ఎప్పటికీ పొందరు.వినదతీశ్వరుని పూజించిన వారు సకల పాపముల నుండి విముక్తి పొంది మోక్షమును పొందుతారు .పిత్రీశ్వర లింగమును పూజించిన వారికి పాపములు అంటవు

...ఇంకావుంది

# శ్రీ మయూరేశ్వర స్తోత్రమ్ (శ్రీ గణేశ పురాణగతం)

## స్తోత్రమాలిక

పరబ్రహ్మరూపం చిదానందరూపం పరేశం సురేశం గుణాబ్ధిం గణేశం।

గుణాతీతమీశం మయూరేశవంద్యం గణేశం నతాః స్మో నతాః స్మోనతా స్మః ॥1॥

జగద్వంద్యమేకం పరాకారమేకం గుణానాం పరం కారణం నిర్వికల్పం।

జగత్పాలకం హారకం తారకం తం మయూరేశవంద్యం నతాస్మోనతాఃస్మ ॥2॥

మహాదేవసూనం మహాదైత్యనాశం మహాపురుషం సర్వదా విఘ్ననాశం।

సదాభక్తపోషం పరం జ్ఞానకోశం మయూరేశవంద్యం నతాఃస్మోనతాఃస్మః ॥3॥

అనాదిం గుణాదిం సురాదిం శివాయా మహాతోషదం సర్వదా సర్వవంద్యం।

సురార్యంతకం భుక్తిముక్తిప్రదానం మయూరేశవంద్యం నతా:స్మో నతాఃస్మః ॥4॥

పరం మాయినం మాయినామప్యగమ్యం మునిధ్యేయమాకాశకల్పం జనేశం।

అసంఖ్యావతారం నిజాజ్ఞాననాశం మయూరేశ వంద్యంనతా:స్మో నతాస్మః ॥5॥

అనేక  క్రియాకారకం శ్రుత్యగమ్యం త్రయీబోధితానేక కర్మాది బీజం।

క్రియాసిద్ధిహేతుంసురేంద్రాదిసేవ్యం మయూరేశపంద్యం నతాఃస్మో నతాస్మః ॥6॥

★★★★★

# గురుదేవుల జీవన కవనము

## త్రయోవింశతిః అధ్యాయః



పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి పాండిత్యం వర్ణించటం సామాన్యులకు చాలా కష్టం.జాతీయ పత్రికలు వారి పాండిత్యం గురించి రెండు దశాబ్దాల క్రితమే ప్రచురించాయి



THE HINDU

RIDAY, OCTOBER 10, 1997

INDIA'S NATIONAL NEWSPAPER

**Literary treat**

Sri Visakha Eswara Satavadhanam organised by Bharat Vikas Parishat recently in Kalabharathi Auditorium was well received. Vaddiparthi Padmakar, a 30 year old scholar and poet from Eluru, performed "Satavadhanam," the unique literary feat of challenging 108 "Prashtas" (questioners) and "Aprastutha Prasangis" (irrelevant speakers) headed by Reddeppa Dhaveji trying to challenge the Avadhani's scholarship and poetic skills.

In the process, the audience were entertained to their hearts content by the spontaneous poetic flashes, humorous repartees and anecdotes. In fact, more than the metrical charm of the traditional poems, the ready wit and extempore poetry recitals only draw more crowds now-a-days. to this extraordinary marathon literary session. Satavadhani Kadimella Vara Prasad presided over the sessions and conducted the proceedings ably.

Vaddiparthi Padmakar started his Satavadhanam with his poems praying to the Almighty for success. In Satavadhanam, there will be four or five items to which the performers attention is simultaneously drawn. Vaddiparthi Padmakar took four items — Samasya Puranam (solving a riddle), Dattapadi (composing a poem with given words), Varnanam (describing a given event in a prescribed poem) and Aasuvu (extempore poems). There were 27 "Prastas" (questioners) in each of the above four items. He also stood out as the sole Avadhani who could do Dharana — reciting all poems composed, at a stretch at the end, in the recent times.In the wide canvas of Satavadhanam, an "Avadhani" with good retentive memory, flowing recital, scholarship, regular practice, resourcefulness, ready wit, grasp of current affairs and ingenuity alone will succeed and will win laurels. Though this was the second time that he was performing Satavadhanam, his spontaneous recital of poems in reply to the ticklish and tough posers revealed his perfect mastery over the mind-boggling exercise. He is a multifaceted genius possessing thorough knowledge in Sanskrit, Telugu, Hindi, Mathematics, Astrology and Yoga.

In the current "Avadhana Yagnam," first he handled 27 Samasyas. While the Prastas gave the last line of a poem which is incoherent and inconsistent in meaning, the Satavadhani composed the first line of the poem and took up the other Samasya Puranams one by one. For instance, a riddle that Kaikeyi gave the kingdom to Rama (Kaika Vibhatva Michhe) was solved by composing a poem which gives the meaning that Seetha, as Goddess Lakshmi, gave "Lokaika Vibhutvam" to Sri Rama.

Ms. Raju, whose "Samasya" was adjudged as the best riddle, gave a "dushkara prasa" (difficult alliteration) "Jyotsna Keerna" and the Avadhani gave a nice poem with the same "Prasa," duly addressed to the Pruchhaka. He also composed fitting poems removing the awkward purport of riddles like "Saani" as "Kailasani," "Bar" as "Durbar," "Phoolan Devi" as "Eee Pulan Deviki Puja Sethu." Esoteric meanings were also indicated while answering some difficult posers.

The next item on the agenda was "Dattapadi." P. V. Krishnaiah's words ring, thing, king and sing were encased in a poem giving the context of Bharatam. Pleased by the poem, the Pruchhaka presented a golden ring to the Avadhani. The "Dattapadi" given by Sekharamantri Prabhakara Rao, asking the Avadhani to compose a poem describing the beauties of Visakhapatnam employing the words "Naphta, Kerosine, diesel and LPG" was adjudged as the best in eliciting a beautiful poem in "Manini Vrittam" from the Avadhani.

The next item was "Varnanam" touching several subjects like astrology (Kopella Ramamurthi), Avadhana Vidya (G.P.M. Reddy), Vedic rites (Bhamidipati, Venkata Suryanarayana. The item given by P.T.G.V. Rangacharyulu on "swarajya" elicited a good poem from Avadhani and it stood as the best among "Varnanas." In the last item "Aasuvu," the Avadhani was asked to compose and recite poems instantaneously, on a variety of subjects.

The last but the most important and critical item of Satavahdnam was "Dharana." Vaddiparthi Padmakar recited at a stretch all the prescribed 81 poems composed by him in reply to all the riddles and requests, fluently and intutively. This remarkable literary feat brought him a long standing ovation from the excited audience. Sanskrit scholars Sribhashyam Appalacharyulu and Perala Bharata Sarma spoke in praise of the Avadhani and V. Jogaiah Sarma, State President of Bharat Vikas Parishat and D. V. Subba Rao, honoured Padmakar and Prastas. I. V. Rao, welcomed the gathering and Kandarpa Viswanadh, Secretary, proposed a vote of thanks.

CHITRAKAVI ATREYA



अमर उजाला

आगरा : सोमवार 30 मार्च सन् 1998 ई. चैत्र शुक्ला 3 सम्वत् 2055 वि.

**ताज का संदेश है, आपगा के तीर यही प्रेम का देश है'**

व सवंत्सर पर केन्द्रीय हिंदी संस्थान में अनेक प्रांतों की संस्कृति झंकृत

(कार्यालय प्रतिनिधि)

## శ్రీ ప్రణవపీఠం వారి గుడి-బడి ఏలూరు

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు ఇచ్చిన పిలుపుతో గురు భక్తులు అందరూ భక్తి తో గుడి-బడి కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో భాగముగా భక్తులు వారి ఊరిలోని ఒక మందిరమును శుభ్రపరచి, సంకీర్తనలు పాడి, నామ స్మరణ చేసుకొని సాధ్యమైన మేరకు అన్న దాన కార్యక్రమములు యథా శక్తిగా నిర్వహించడం జరిగింది. హైదరాబాద్, విశాఖపట్టణం, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, కడప వంటి అనేక నగరములతో పాటు అనేక గ్రామములలో కూడా ఈ కార్యక్రములను గురుభక్తులు నిర్వహించడం జరిగింది. ప్రముఖ దిన పత్రికలలో కూడా గుడి-బడి కార్యక్రమ వివరాలను అందించారు.



## శ్రీ ప్రణవపీఠం వారి విద్యా నిధి
ఏలూరు

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి దివ్య ఆశీస్సులతో శ్రీ ప్రణవ పీఠం శిష్య బృందం నిర్వహిస్తున్న మహత్తర కార్యక్రమం విద్యానిధి. ఈ కార్యక్రమం ద్వారా వేల సంఖ్యలో ఆస్తికులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా స్తోత్రాలు, పూజా విధానాలు ,ఆసక్తి కలిగి అర్హులైన వారికి వేద సూక్తములు,భాగవత పద్యాలు ,సంగీతం ,హారతి పాటలు, భగవద్గీత వంటివి గురు భక్తులకు నేర్పుతున్నారు.తెలుగు, హిందీ ,సంస్కృత భాషలను,వేద గణితము,జియోగ్రఫీ ,గణితము వంటివి దేశ,విదేశాలలోని పిల్లలకు నేర్పుతున్నారు. ఉపాధికి అవసరమయ్యే అనేక విషయాలను కూడా ఈ కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్నారు .

